"నీవు చెప్పినట్లే యొనర్చ యత్నింతును. ప్రస్తుత మతఁ డేస్థితిలో నున్నాఁడో!'

"ఏస్థితిలోనున్నను నీకతని విషయమున శ్రద్ధవహింపకదప్పదు. అతఁ డతి సాధువు. కక్ష్యలోని విద్యార్థు లందఱు నతనిని నీచముగ జూచుచున్నారు. పృథుఁడు మీ యేకశ్రేణిగుఁ డతని నెంత కష్టపెట్టుచున్నాఁడో మీతో జెప్పవలె ననుకొనినాను. వీలున్న నతనిని నీకక్ష్యలోకి మార్పించుకొనుము. నాకక్ష్యకు చేర్పించుకొందమన్న నన్ను శీలభద్రుఁడు కొంతకాలము వారి సేవకు వినియోగించి నా' రని శాతకర్ణి యనుపస్థితిని వెల్లడించినాఁడు.

"కామాయనీ భిక్షుణితో నీనాఁడే తప్పక యతనిని గురించి మాటాడెదను. అతనిని నా కక్ష్యకు మార్పింతును."

అమితాభుని విషయమున శ్రద్ధవహించుట వలన నతఁడు బ్రతికి బయటపడగలఁడు. పృథువు నైన నీకది ముందు ప్రయోజనకారి కాఁగలదు."

శిఖశాతకర్ణి నాలందకు వచ్చి విశేషకాలము కాలేదు. కాని యతని శీల మున్నతము, వాక్యములు సత్యయుతములు, సాహసోపేతములు. ఇంతవరకును పృథువువలె యుండెడి ధ్వజకేతువు, బృహస్పతియువు నట్టి కరుణ కృత్యముల నెన్నఁడును దలపెట్టలేదు. శాతకర్ణి ప్రోత్సహించి కర్తవ్యపాలనమున సముద్యుక్తుల గావించినందుకు వారిరువురును హృదయముల నతని గౌరవించిరి.

మిగిలిన మువ్వురు మిత్రులును ముందుకు సాగిపోయినారు. కొంతదూరము మార్గము బాగుగ నున్నది. తరువాత కొంత

యువుతో మాయింటికి దప్పక రావలెను 'సుమహా' యని గోమతీదేవి యతనిచే 'తప్పక వత్తు' నని వాగ్దానము గైకొని కుమారుని బంపుట కనుమతించినది.

కొంతకాలము శాతకర్ణి యింట, మఱికొంత కాలము బ్రహ్మయువు గృహమున నాయిరువురు మిత్రులు సంతోషముతో సెలవులు గడిపి తదనంతరము నాలందకు జేరుకొనినారు.

## ౧౪

శివశాతకర్ణికి విద్యార్థిజీవితమున నాలందలో రెండు సంవత్సరములు గడచినవి. ఈవర్షద్వయమున నెన్నో పరిణామములు సంభవించినవి. వయోవృద్ధులైన విద్యార్థులు 'పృథుపులు' విద్యపూర్తి చేసుకొని వెళ్ళిపోయినారు. బ్రహ్మయువు, మంగళుడు, ధ్వజకేతువు, మరి యితర మిత్రులు కొందఱు పృథువులైనారు. విజితావి, ఏకశృంగుడు వంటి దుష్టవిద్యార్థులు సమస్త దుష్కృత్యముల పాల్గొనుచున్నారు. కాని బయటపడక తప్పించుకొనుచున్నారు.

రేవా సంస్థానాధీశ్వరుని కోరిక ననుసరించి కాశ్యపుడు సామాన్య జీవితధర్మముల ప్రచారమొనర్ప నా దేశమున కేగినాడు. గయాశీర్షుడు బుద్ధగయలో కొంతకాలము విశ్రాంతి గైకొందునని ప్రార్థించి శీలభద్రాచార్యుని యనుమతితో నట నివసించుచున్నాడు.

